TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 98 | బుధవారం, ఆగస్టు 7, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## షేక్ హసీనాకు...

# మరో షాక్

## ఆశ్రయం ఇవ్వలేమన్న బ్రిటన్



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చేందుకు బ్రిటన్ నిరాకరించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె ఇండియాలో ఉన్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం హసీనాకు ఆశ్రయం కల్పించడం కష్టమని బ్రిటన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో హసీనా కొంతకాలం భారత్‌లోనే ఉండనుంది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటా తీవ్ర ఘర్షణలకు దారితీసింది. అయితే ముస్లింలంతా ఒక్కటేనన్న దేశంలో రిజర్వేషన్ల గొడవ ఏమిటి? "అంతర్జాతీయ రక్షణ అవసరం ఉన్నవారు తాము చేరుకునే మొదటి సురక్షితమైన దేశంలో ఆశ్రయం పొందాలి – ఇది భద్రతకు వేగవంతమైన మార్గం" అని UK హోమ్ ఆఫీస్ ప్రతినిధి చెప్పారు. అయినప్పటికీ, అధికారిక ఆశ్రయం అభ్యర్థన ప్రాసెస్ చేయబడుతుందని మూలాలు సూచిస్తున్నాయి. 76 ఏళ్ల శ్రీమతి హసీనా సోమవారం సాయంత్రం ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది, ఉద్యోగాల కోటాపై వారాలపాటు నిరసనలు 300 మందికి పైగా మరణించాయి. బంగ్లాదేశ్ ఆర్మీ ఆమెకు 45 నిమిషాల అల్టిమేటం ఇచ్చిన తర్వాత – ఆమె ఢాకా నుండి సైనిక విమానంలో పారిపోయింది మరియు ఉత్తరప్రదేశ్‌లోని IAF స్థావరానికి మొదట వెళ్లింది. గత రాత్రి శ్రీమతి హసీనా – జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ భారతదేశానికి రాగానే కలుసుకున్నారు – ఆమె విమానానికి ఇంధనం నింపిన తర్వాత లండన్‌కు వెళతారని సోర్సెస్ తెలిపింది.

# బంగ్లాదేశ్ సంక్షోభం:

## పార్లమెంట్ రద్దు, ఖలీదా జియా విడుదల



ఢాకా: షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి బలవంతంగా రాజీనామా చేయవలసి వచ్చిన ఒక రోజు తర్వాత, బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ జనవరి 7 జాతీయ ఎన్నికల తర్వాత ఏర్పడిన పార్లమెంటును రద్దు చేశారు. మూడు సాయుధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు, వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమ నేతలతో రాష్ట్రపతి జరిపిన చర్చల నేపథ్యంలో పార్లమెంట్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు బంగాభాబన్ అధికారిక నివాసం తెలిపింది. బంగ్లాదేశ్ అధ్యక్షుడు. హసీనా సమస్యాత్మక దేశం విడిచిపెట్టిన కొన్ని గంటల తర్వాత, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ కూర్పు వివరాలు ఇంకా బయటకు రానుండగా, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉంటారని ఒక విద్యార్థి సంఘం ప్రకటించింది. మరోవైపు, హసీనా బద్ధ ప్రత్యర్థి, బిఎన్‌పి చైర్‌పర్సన్ ఖలీదా జియా జైలు నుంచి విడుదలయ్యారు. మాజీ ప్రధాని జియా పలు కేసుల్లో దోషిగా తేలడంతో గృహనిర్బంధంలో ఉన్నారు. ప్రెసిడెంట్, త్రివిధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు మరియు వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమ నాయకుల మధ్య జరిగిన సమావేశం తరువాత BNP చీఫ్ విడుదలయ్యారు.

## సంకల్ప బలమే ప్రధానం: రేవంత్



న్యూయార్క్ : జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా, లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్ప బలం మనలో ఉండటం ప్రధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సిఎం న్యూయార్క్ నగరంలో భారత అంధుల క్రికెట్ జట్టు క్రీడాకారులను కలుసుకున్నారు.

వారిని కలుసుకున్న సందర్భం తనకు లభించిన ఒక అమూల్యమైన అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. వారితో ఆప్యాయంగా కొద్దిసేపు ముచ్చటించారు. జీవితంలో ఎలాంటి సవాళ్లయినా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని వారి నుంచి నేర్చుకోగలమన్నారు. వారిలోని స్ఫూర్తిని అభినందిస్తూ వారికి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్సీసియం విస్తరణ....

## హైదరాబాద్‌లో మరిన్ని ఉద్యోగాలు

న్యూయార్క్ : టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్ లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికాలో పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్ లో తమ ఆఫీసును విస్తరించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సెసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది.



# బంగ్లాదేశ గందరగోళం మధ్య మోడీ ప్రభుత్వం, అఖిలపక్ష సమావేశానికి పిలుపు

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో పెరుగుతున్న రాజకీయ గందరగోళాన్ని పరిష్కరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా తర్వాత పరిస్థితిని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పార్లమెంటు సభ్యులకు వివరించారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అశాంతి కారణంగా భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి పటిష్ట భద్రతా చర్యలను మోహరించారు, సరిహద్దు భద్రతా దళం అప్రమత్తంగా ఉంది. మిలిటరీ ఒత్తిడితో బంగ్లాదేశ్ ప్రధాని హసీనా దేశం విడిచి పారిపోవడంతో బంగ్లాదేశ్‌లో సంక్షోభం తీవ్రమైంది. గృహ నిర్బంధంలో ఉన్న మాజీ ప్రధాని ఖలీదా జియాను విడుదల చేయాలని అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ ఆదేశించారు. సుస్థిరతను పునరుద్ధరించడానికి మరియు కొత్త ఎన్నికలను నిర్వహించడానికి పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రకటించారు. బంగ్లాదేశ్‌లోని అన్ని పార్టీలు సంయమనం పాటించాలని మరియు తదుపరి హింసను నివారించాలని కోరుతూ, ప్రజాస్వామ్య మరియు సమ్మిళిత మధ్యంతర ప్రభుత్వం యొక్క ఆవశ్యకతను యునైటెడ్ స్టేట్స్ నొక్కిచెప్పింది.






## ద్రౌపది ముర్ముకు ఫిజీ పౌర పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ: ఫిజీ దేశ అత్యున్నత పౌర పురస్కారం ది కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం స్వీకరించారు. ఫిజీ అధ్యక్షుడు రటు విలియం మైవలిలి కటొనివెరె ఈ పురస్కారాన్ని ముర్ముకు ప్రధానం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఫిజీని సందర్శించిన ముర్ము తనకు అభించిన పురస్కారం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భారత్, ఫిజీ మధ్య బలమైన స్నేహసంబంధాలను ఈ అవార్డు ప్రతిబింబిస్తోందని ఆమె తెలిపారు. ఉభయ దేశాల మధ్య కొనసాగుతున్న బంధాలను ఆమె ప్రస్తుతిస్తూ ఫిజీని మరింత సుసంపన్నంగా తీర్చిదిద్దడానికి భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. రెండు దేశాల ప్రజలకు మరిన్ని ప్రయోజనాలను చేకూర్చే విధంగా భారత్, ఫిజీ మధ్య భాగస్వామ్యం మరింత బలపడాలని ఆమె ఫిజీ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆకాంక్షించారు.



# ముందుకు సాగని ఎయిర్ పోర్టు భూ సేకరణ




**వరంగల్ :** మామునూరు విమానాశ్రయానికి కావాల్సిన భూ సేకరణ విషయంలో స్తబ్ధత నెలకొంది. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం మామూనూరులో ఎయిర్ పోర్ట్ స్థలం 693 ఎకరాలుండగా, మరో 253 ఎకరాలను గాడిపల్లి, గుంటూరు పల్లి గ్రామాల నుంచి 197 ఎకరాలు, నక్కలపల్లి గ్రామం నుంచి 149.36 ఎకరాలు, మామునూరు గ్రామం నుంచి 5 ఎకరాలను సేకరించనున్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసిన అధికారులు మొత్తం 233 మంది రైతుల నుంచి భూ సేకరణ చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉన్న భూ విలువకు.. బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల ధరలకు చాలా వ్యత్యాసం ఉండటంతో విమానాశ్రయ నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియపై స్తబ్ధత ఏర్పడింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం.. గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామాల్లో ఎకరం ధర కేవలం రూ.6లక్షల నుంచి 10లక్షల్లోపే నమోదై ఉండటం గమనార్హం. వాస్తవానికి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ఈ గ్రామాలలో భూముల ధరలు కోటిన్నర నుంచి రెండు కోట్ల వరకు కూడా పలుకుతున్నాయి. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూ సేకరణ చాలా సంక్లిష్టంగా మారే అవకాశం కనిపిస్తోంది. భూ బాధితులకు బహిరంగ మార్కెట్ ఆధారితంగా పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లుగా అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఎకరం భూమికి ఎంత చెల్లించవచ్చు అనే విషయంపై రెవెన్యూ అధికారుల నుంచి ప్రాథమిక నివేదిక కోరగా.. రూ.80 లక్షల నుంచి గరిష్ఠంగా కోటిన్నర వరకు చెల్లించవచ్చని రెవెన్యూ అధికారులు నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. అయితే అందరికీ ఒకేలా నష్ట పరిహారం ఉండాలని, అది కూడా రూ.2కోట్ల వరకు ఇవ్వాల్సిందేనని మూడు గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు పట్టుబడుతుండటం గమనార్హం. భూములు కోల్పోతున్న కొంతమంది రైతులు మాత్రం తమ భూమిని ఇస్తున్నందుకు విమానాశ్రాయ నిర్మాణం జరిగే సమీపంలోనే స్థలాలను చూపాలని కోరుతున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలపై రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదించే పనిలో ఉన్నారు.నగదు పరిహారం కోరే రైతులెంతమంది,? భూమి కావాలనే రైతులెంతమంది? అనే విషయాన్ని ఇప్పటికే ఒక రిపోర్టును ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. భూములు కోల్పుతున్న రైతులు తమకు ప్రత్యామ్నాయంగా మామునూరు డెయిరీఫాం భూములు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే రైతులు మాత్రం తమకు గుంటూరు పల్లి గ్రామంలో కావాలనే డిమాండ్‌ను వినిపిస్తున్నారు. మూడు గ్రామాల్లో రైతులతో సభలు నిర్వహించిన అధికారులు.. వారిని ఒప్పించి భూమిని స్వాధీనం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై రైతుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి ఎక్కువ మంది రైతులు సానుకూలతను వ్యక్తం చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ఓరుగల్లు సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కీలకమైన ఎయిర్‌పోర్ట్ నిర్మాణం విషయంలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. భూ సేకరణ విషయంలో రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని సూచిస్తూనే, త్వరతగతిన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. మామూనూరు విమానాశ్రయానికి తొలి దశలో 253 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) అధికారులతో గడిచిన కొద్ది నెలలుగా సంప్రదింపులు చేస్తోంది. తాము సూచించిన అదనపు భూమి కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలు మొదలు పెడతామంటూ ఏయిర్ పోర్టు అథారిటీ అధికారులు స్పష్టం చేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాసింది. ప్రస్తుత 1.8 కి.మీ రన్‌వేని 3.9 కి.మీకి విస్తరించడానికి వీలుగా భూ సేకరణ అవసరమని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) తన మార్గదర్శకాల్లో పేర్కొంది.ఆపై బోయింగ్ 747 వంటి పెద్ద విమానాలకు కూడా మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు రావడానికి వెసులుబాటు దొరుకుతుందని స్పష్టం చేసింది. దీంతో ఏఏఐ సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూముల సేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి అందించాలని నిర్ణయించింది. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 950 ఎకరాలు కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) పేర్కొంది. మామూనూరులో ఇప్పటికే ఎయిర్ పోర్ట్ స్థలం 693 ఎకరాలుండగా, మరో 253 ఎకరాలను గాడిపల్లి, గుంటూరు పల్లి గ్రామాల నుంచి 197 ఎకరాలు, నక్కలపల్లి గ్రామం నుంచి 149.36 ఎకరాలు, మామునూరు గ్రామం నుంచి 5 ఎకరాలను సేకరించనున్నారు. మొత్తం 233 మంది రైతుల నుంచి భూ సేకరణ చేపట్టనున్నారు.

# ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారత్ థర్డ్ పొజిషన్

**న్యూఢిల్లీ :** ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం.. దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టింది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో అనేక రంగాలు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో తయారీ రంగంలో శక్తివంతంగా మార్చేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది.. దీనికి తగినట్లుగా.. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద మేకిన్ ఇండియా నినాదాన్ని తీసుకువచ్చి.. దాని కోసం అన్ని రకాలుగా సహాయ సహకరాలను అందిస్తోంది.. ఈ చొరవకు తగినట్లు ఎలక్ట్రానిక్స్ స్వదేశీ ఉత్పత్తులు కూడా పెరిగాయి.. ఇంకా ఎగుమతి చేయడమే కాదు.. ప్రపంచంలో ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఎగుమతి చేసే దేశాలలో భారత్ అగ్రస్థానంలో ఉండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది..ఇటీవల కాలంలో భారత్ లో ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తితో పాటు ఎగుమతి కూడా భారీగా పెరిగింది.. భారతదేశంలో ఐఫోన్ మ్యానుఫాక్చరింగ్ సైతం చేస్తుండటం.. ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీతో ప్రపంచ మార్కెట్‌లో భారీ డిమాండ్ నెలకొంది.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు, యాపిల్ (ఐఫోన్), మొబైల్ ఫోన్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. భారతదేశం నుండి యాపిల్ ఐఫోన్ ఎగుమతుల పెరుగుదల కారణంగా, ఎలక్ట్రానిక్స్ 2024-25 (ఈజ25) ఏప్రిల్-జూన్ త్రైమాసికం (క్యూ1) చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 10 దేశాల ఎగుమతులలో భారతదేశం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది.. కేవలం ఇంజనీరింగ్ వస్తువులు.. పెట్రోలియం ఉత్పత్తులు మాత్రమే అధిక ర్యాంక్‌లో ఉండగా.. 2023-24 (ఈజ24) అదే త్రైమాసికంలో ఎలక్ట్రానిక్స్ రంగం నాల్గవ స్థానాన్ని ఆక్రమించింది. వాణిజ్య విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 22 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఈజ25) క్యూ1 ముగింపులో వి8.44 బిలియన్లకు చేరుకుంది. ఈ క్రమంలో అశ్విని వైష్ణవ్ కీలక ట్వీట్ చేశారు. భారత్ ఎలక్ట్రానిక్స్ ఎగుమతి ఇప్పుడు టాప్ 3లో ఉందని పేర్కొన్నారు. మేకింగ్ ఇన్ ఇండియా.. ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేస్తుందంటూ పేర్కొన్నారు.ప్రధాని మోదీ కూడా స్పందించారు. అశ్విని వైష్ణవ్ ట్వీట్ కు రిట్వీట్ చేసిన ప్రధాని మోదీ.. ఇది నిజంగా ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్‌లో భారతదేశం నైపుణ్యం మా వినూత్నమైన యువశక్తి ద్వారా ఆధారితమైనది. సంస్కరణలు, ప్రోత్సాహంపై మా ప్రాధాన్యతకు ఇది నిదర్శనం మేక్ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. రానున్న కాలంలోనూ ఇదే జోరును కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

Bharat Electricals

# థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ... అయినా ముగ్గురు మౌనం



**హైదరాబాద్ :** మ్మడి రాష్ట్రంలోనూ మంత్రులుగా పనిచేసిన అనుభవం వారిది. రాష్ట్రంలో అన్ని విషయాలపై సమగ్ర అవగాహన ఉన్న నేతలు. కానీ ఎందుకో ఇప్పుడు ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. మరీ ముఖ్యంగా అసెంబ్లీలో కొందరు సీనియర్ తీరును చూసి కాంగ్రెస్ కార్యకర్తలే ఆశ్చర్యపోతున్నారు. వాగ్ధాటిలో తిరుగులేని నేతలు? ఇలా మౌనమునుల్లా మారిపోయేరేంటి? అని చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేలు సైతం మంత్రుల వ్యవహారశైలిపై పెదవి విరుస్తున్నారు. అసలు సీనియర్ మంత్రులకు ఏమైంది? రాజకీయంగా అలసిపోయారా?కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ఆ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పాలిటిక్స్‌లో 30 ఇయర్స్ అనుభవం ఉన్న నేతలు?. అసెంబ్లీలో అనుసరించిన విధానంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్షం ధాటిగా దాడి చేసినా, కొందరు మంత్రులు నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తించడం విమర్శలకు దారి తీస్తోందంటున్నారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో విరుచుకుపడితే? అధికార పక్షం పెద్దగా స్పందన కనిపించ లేదన్న వాదన వినిపిస్తోంది.అసెంబ్లీలో ప్రతిపక్షాల దాడిని తిప్పికొట్టడానికి అనుభవం ఉన్న సభ్యులు లేకపోవడమే కారణమా? అంటీ అదీకాదనే వాదన ఉంది. ఎందుకంటే ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. 11 మంది మంత్రుల్లో అంతా సీనియర్లే అయినా? ప్రతిపక్షాల దాడిని అడ్డుకోలేకపోయారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మెజార్టీ మంత్రుల్లో కొందరు సమైక్య రాష్ట్రంలోనూ అమాత్య పదవులను అనుభవించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు ప్రస్తుతం ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. కానీ, వీరిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ప్రతిపక్ష దాడిని ఎదుర్కోవడంలో అనుభవానికి తగ్గట్టు వ్యవహరించలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తే? మంత్రుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పెదవి విరుస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ వారి శాఖలుపై చర్చ జరిగిన సందర్భాల్లో తప్ప, ఇంకెప్పుడూ మాట్లాడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఆర్థిక, విద్యుత్ శాఖలపై చర్చ సందర్భంగానే స్పందిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సభలో లేని సమయంలో తప్పదన్నట్లు రెస్పాండ్ అవుతున్నారు భట్టి. మరోవైపు శ్రీధర్ బాబు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు కాబట్టి సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటున్న సమయంలో తప్పదు కాబట్టి స్పందిస్తున్నారని, అది కూడా చాలా పరిమిత స్థాయిలోనే మాట్లాడుతున్నారన్న వాదన వినిపిస్తోంది.ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తప్ప.. మిగతా సీనియర్ మంత్రులు ఎవరూ స్థాయికి తగ్గట్టు విపక్షాన్ని ఎదుర్కోలేకపోయారనే చర్చ జరుగుతోంది. దీంతో సీనియర్లు ఇలా మౌనాన్ని ఆశ్రయించడం వెనుక కారణం ఏమైనా ఉందా? అని ఆరా తీస్తున్నారు.తమకు సంబంధం లేని విషయాల్లో కలగజేసుకుని అనవసరంగా బీఆర్ఎస్‌కు టార్గెట్ కావడం ఎందుకని చాలా మంది మంత్రులు సైలెంట్‌గా ఉంటున్నారని కొందరు చెబుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న దూరం కూడా సీనియర్ మంత్రుల మౌనానికి కారణమన్న టాక్ కూడా ఒకటుంది. ఏది ఏమైనా మంత్రుల మౌనాన్ని అదునుగా తీసుకుని బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై దాడి ఎక్కువ చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# దోమల పేరుతో దోపిడీ

**హైదరాబాద్ :** దోమల నివారణే దోపిడీ మార్గంగా ఎంచుకున్న ఓ ఆఫీసర్ స్టోరీ ఇది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జలగలా పీడిస్తూ అక్రమార్జనే ధ్యేయంగా పని చేస్తున్న ఓ అవినీతి దోమ "మచ్చర్ కహానీ" ఇది. చేయని ఫాగింగ్ కు ఫ్యూయల్ (పెట్రోల్, డీజిల్) బిల్లింగ్స్ తో ప్రభుత్వ ఖజానాకు సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య గండి కొడుతున్నారు. ఫాగింగ్ యూనిట్ల నుంచి బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ హూంకరిస్తున్న సీనియర్ ఎంటామలజిస్ట్ సంధ్య ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు.మీరు ఏం చేస్తారో తెలీదు, నాకు మాత్రం డబ్బు ఇవ్వాల్సిందేనని ఆర్డర్ వేస్తున్నారు. ఆఫ్టాల్ మీరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. నా మాట వినకుంటే మిమ్మల్ని ఉద్యోగంలోంచి తీసేస్తానని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక ఆమె అడిగిన మొత్తాన్ని సమర్పించుకుంటున్నారు. గతంలో సంధ్యపై ఇలాంటి ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. వరంగల్ కార్పొరేషన్ లోనూ డీజిల్ అక్రమాలు, బెదిరింపుల కారణంగానే గతంలో సంధ్య సస్పెండ్ అయ్యారు. అయినా ఆమె తీరులో మార్పు లేదు. తాజాగా జీహెచ్ఎంసీలో ఆమె బలవంతపు వసూళ్లు తెరపైకి వచ్చాయి. సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య ఉద్యోగి నుంచి డబ్బులు తీసుకుంటున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయి.× దోమల నివారణే దోపిడీ మార్గం× జీహెచ్ఎంసీలో సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య లీలలు× చేయని ఫాగింగ్ కు పెట్రోల్, డీజిల్ బిల్లులు× ఫాగింగ్ యూనిట్ల నుంచి బలవంతపు వసూళ్లు× ఒక్కో సర్కిల్ నుంచి రూ.30వేలు వసూలు× ఆమె పరిధిలో మొత్తం 9 సర్కిళ్లు× ఎన్నికల సమయంలో 10 రోజుల్లో జీహెచ్ఎంసీ ఖజానాకు దాదాపు రూ.2లక్షలు నష్టం× ప్రతి నెల టార్గెట్ ఫిక్స్ చేసి ఏఈల నుంచి డబ్బులు వసూలు× డీజిల్, పెట్రోల్ వాడకంలో కోత× ఆ మొత్తాన్ని తన ఖాతాలో వేసుకుంటున్న ఆఫీసర్



# యూపీలో ప్రారంభమైన కులాల సమరం



**లక్నో :** లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికార, విపక్ష కూటమి పార్టీలు మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ కాంగ్రెస్ భావిస్తున్నాయి. ఈ క్రమంలో వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. రాజకీయ చదరంగంలో ఒకరికొకరు 'చెక్ మేట్' పెట్టెందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ విషయానికొస్తే.. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ ‌చ్చిన ఈ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిథ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు? అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31% ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52% ఓట్లతో 43 సీట్లను గెలుపొందింది. ఒక్క సీటులో ఈ రెండు కూటముల్లోనూ లేని ఆజాద్ సమాజ్ పార్టీఅధినేత చంద్రశేఖర్ ఆజాద్ గెలుపొందారు. అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని పిఛ్డా (వెనుకబడిన తరగతులు), దళిత్, అల్ప సంఖ్యాక్ (మైనారిటీ) వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అధికార పీఠంపై పాగా వేయాలని అఖిలేశ్ యాదవ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను నియమించారు. నిజానికి ఈ బాధ్యతను తమ కుటుంబానికి చెందిన శివపాల్ యాదవ్ లేదా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఇంద్రజిత్ సరోజ్, రామ్ అచల్ రాజ్‌భర్ తూఫానీ సరోజ్ వంటి ఓబీసీ నేతల్లో ఒకరిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ అందరి ఊహలు, అంచనాలను తలకిందులు చేస్తూ అఖిలేశ్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టిసారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోదీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహోరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్ మరియు బహోరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత.ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో యాదవేతర ుఃఅలు, జాతవేతర దళితులపై దృష్టి సారించి బలమైన సోషల్ ఇంజనీరింగ్ చేసింది. అప్పటి వరకు ఓబీసీల పేరుతో యాదవులకు మాత్రమే ప్రాధాన్యత దక్కగా, దళిత రాజకీయాల్లో 'జాతవ్' వర్గానికి చెందిన దళితులకు మాత్రమే ప్రాధాన్యత దక్కింది.

# ధరణి... ఇక భూమాత

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ పేరును భూమాతగా మారుస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ధరణీతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ...ధరణీ చట్టం మూడు తలలతో మొదలై.. 33 తలలతో అవతరించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు భట్టి విక్రమార్క గారు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సమయంలో ఎక్కడికి వెళ్లినా ధరణీ సమస్యల గురించే ప్రజలు ఆయనకు వివరించారన్నారు. ధరణీని బంగాళఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేసారు. ధరణి చట్టం ఇద్దరు వ్యక్తులు కూర్చుని చర్చించుకుని తెచ్చిన చట్టమని.. ధరణీతో సామాన్యులు అవస్థలు పడ్డారని పొంగులేటి తెలిపారు. ధరణీ వచ్చిన తరువాత ప్రతీ గ్రామంలో సమస్యలే ఉన్నాయన్నారు. అప్పటి సర్కార్ పెద్దలు ధరణీ పేరుతో ప్రజలకు దగా చేశారన్నది ముమ్మాటికి నిజమన్నారు. ధరణీ సమస్యలతో రైతులు రోడ్డున పడ్డారు. చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని గుర్తు చేసారు. సాదా బైనామాలకు నోటిఫికేషన్ ఇచ్చి ధరణీలో ఆ కాలమే పెట్టలేదని మండిపడ్డారు. 18 లక్షల ఎకరాల భూమిని పక్కకు పెట్టారని అలా ఎందుకు చేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. 2014 లో కేసీఆర్ ధరణి తెచ్చారు అప్పట్నుంచి కొండ నాలుక కి మందు వేస్తే? ఉన్న నాలిక పోయినట్టు ఉంద్నారు. భూసంస్కరణలకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ శ్రీకారం చుట్టారని భూ సంస్కరణలతో అనేక విషయాలు అనుసంధానమై ఉన్నాయన్నారు. ప్రధానిగా ఉన్నప్పుడు పీవీ కూడా భూ సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ధరణి నీ ఐఎల్ ఎఫ్ కంపెనీకి అప్పగించారంచారని.. అది దివాలా తీసిన కంపెనీ అన్నారు. ఆ కంపెనీ సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని.. సింగపూర్ కంపెనీ కి తెలంగాణ భూములు తాకట్టు పెట్టారని పొంగులేటి ఆరోపించారు. ధరణి తో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ధరణి పోర్టల్ రద్దు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ. అధికారంలో రాగానే ధరణి సమస్యలపై అధ్యయనం కోసం కమిటీనీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇటీవల కొన్ని సిఫారసులు చేసినట్లుగా తెలుస్తోంది. ఆ సిఫారసుల మేరకు.. ధరణి పోర్టల్ భూమాతగా మార్చి.. సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సంపాదకీయం

బుధవారం, ఆగస్టు 7, 2024

# సినిమా ఇండస్ట్రీలో ఇంకా వివక్షేనా....?

సినిమా ఇండస్ట్రీలో కులం ఉన్నదా.? తెలంగాణపై ఇంకా వివక్ష ఉన్నదా? అంటే ఖచ్చితంగా ఉన్నదనే తెలుస్తోంది. గద్దర్ పేరిట అవార్డులు ఇస్తున్నామని.. దీనిపై సలహాలు, సూచనలు చేయాలని సీఎం రేవంత్ ఎప్పుడో విజ్ఞప్తి చేసినా..ఇండస్ట్రీ పెద్దల నుంచి మొదలు కిందిస్థాయి వరకు ఎవరూ స్పందించలేదు. దీనికి కారణం కులం..ప్రాంతీయ అస్తిత్వవాదమే.తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో ఇక నుంచి గద్దర్ అవార్డులను ఇస్తుందని ప్రకటించడంతో కొన్ని పెదవి విరుపులు మొదలయ్యాయి.. గద్దర్‌కు సినిమా ఇండస్ట్రీకి ఏం సంబంధం..? ఆయన పేరిట అవార్డులు ఇవ్వడం ఏంటని కొందరు సినీ పరిశ్రమ నుంచి భిన్నాభిప్రాయాలు సైతం వ్యక్తం చేస్తున్నారు.. ఇక్కడే గద్దర్‌పై, తెలంగాణపై వలసాంధ్ర కమ్మ, కాపు కులాల ఆధిపత్య వైఖరి ప్రస్ఫుటం అవుతుంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన నంది అవార్డులు తీసుకున్నరు. .మరి, నందికి సినిమాకు ఏం సంబంధం.. ? ఈ మౌలిక ప్రశ్నకు గద్దర్ అవార్డుపై అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సినీ ఇండస్ట్రీ పెద్దలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. సామాజిక అంశాలతో నాలుగైదు సినిమాలు తీసి.. సమాజాన్ని ఉద్ధరించామని సినీ పరిశ్రమ అనుకుంటున్నది. అసలు ప్రజల కోసమే జీవితం ధారపోసిన గద్దర్, నిత్యచైతన్య స్రవంతిలా వెలిగిపోయిన ఆయనతో పోలిస్తే సినిమాలు ఎక్కడ? సినీ ఇండస్ట్రీ ఆలోచించాలి. గద్దర్ పేరిట అవార్డు వ్యతిరేకత వెనక పెట్టుబడిదారుల కుట్ర కూడా ఉన్నది. ఉలకని పలకని నంది అవార్డు కన్నా, గద్దర్ అవార్డు ఓ ఆలోచనను రేకెత్తించగలదు. సామాజిక కర్తవ్యాన్ని నిర్దేశించగలదు. అదే జరిగితే ఇన్నాళ్ళుగా తాము తీసిన తమ సినిమాల కన్నా గద్దర్ పోరాటమే మిన్న అని భవిష్యత్ తరాలు అవగాహనకు వచ్చే అవకాశం ఉంటుంది. అప్పుడు తమ ప్రతిభ గద్దర్ ముందు బోసిపోతుందన్న కుట్రపూరిత ఆలోచన కూడా ఉన్నది. ఇది తమ వ్యాపారంపై ప్రభావం చూపిస్తుంది అని ఇండస్ట్రీ నమ్ముతోంది. అందుకే గద్దర్ అవార్డును అగ్రవర్ణ పరిశ్రమ వ్యతిరేకిస్తోంది.అయినా..గద్దర్ పేరిట అవార్డులు తీసుకునేందుకు అగ్రవర్ణ తెలుగు ఇండస్ట్రీకి మనసెలా ఒప్పుతుంది..? ఓ అట్టడుగు కులం నుంచి వచ్చిన వ్యక్తి పేరిట అవార్డులు ఇస్తే అగ్రవర్ణ కమ్మ, కాపు కులాలు అంగీకరిస్తాయా..? కమ్మల దాష్టీకానికి వ్యతిరేకంగా.. కారంచేడులో కలదొక పల్లె, ఆ పల్లె పేరురా మాదిగ పల్లె.. దళిత పులులమ్మా.. అని కారంచేడు ఘటనపై తిరుగుబాటు పాటను పాడిన గద్దర్‌ను కమ్మ అధిపత్య ఇండస్ట్రీ ఎలా అంగీకరిస్తుంది..? అందుకే ఇండస్ట్రీకి పెద్దలుగా చెలామణి అవుతోన్న పెద్దలంతా సీఎం రేవంత్ విజ్ఞప్తిపై మౌనంగానే ఉన్నారు తప్పితే.. తన జీవితమంతా తెలంగాణ కోసం పోరాడినవా డు..ఆంధ్ర ఆధిపత్య వైఖరిని ఎత్తిచూపినవాడు గద్దర్. అందుకే ఆయన మీద ఏనాడూ సినీ ఇండస్ట్రీ సానుకూలత వ్యక్తం చేయలేదు. ఆంధ్రా మూలాలు ఉన్న సినీ ఇండస్ట్రీ సహజంగానే.. సీఎం రేవంత్ ప్రకటనను స్వాగతించలేదు. గద్దర్ పేరిట అవార్డు పొందటమంటే..తెలంగాణ వాదాన్ని ఎత్తిపట్టినట్లే.. అంతేకాదు కులాన్ని త్యజించి కులరహిత సమాజాన్ని కాంక్షించడమే. అందుకే తెలంగాణ భాషను, యాసను ఎగతాళి చేసిన ఈ సినీ ఇండస్ట్రీ గద్దర్ పేరిట ఎందుకు అవార్డును ఆహ్వానిస్తుంది..? ఓ నిట్టాడు కుటుంబంలో పుట్టి.. పాటను నింగిని తాకేలా చేసిన ఆత్మగౌరవ కేతనాన్ని, ఆంధ్ర ఆధిపత్య కుల ఇండస్ట్రీతో వేళ్లూనుకుపోయిన చిత్ర పరిశ్రమ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదు. ఒకవేళ అంగీకరించి సలహాలు, సూచనలు చేసినా అవి మనస్ఫూర్తిగా చేసిన సూచనలు కావు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలోనూ, ఇప్పుడు తెలంగాణ ఏర్పడ్డాక కూడా తెలంగాణ యాసపై దాడి పరంపరను కొనసాగిస్తున్న ఇండస్ట్రీ.. తెలంగాణ పాటను విశ్వవ్యాప్తితం చేసిన గద్దర్‌ను ఎలా అంగీకరిస్తుంది..? ఎవరూ అంగీకరించినా, అంగీకరించకపోయినా సినీ ఇండస్ట్రీకి కులం ఉన్నది. తెలంగాణపై ఇంకా వివక్ష ఉన్నది. అందుకే తనువెల్లా తెలంగాణ గేయమై మాట్లాడిన, పాడిన గద్దర్ అంటే నిలువెల్లా విషమే. ఓ అట్టడుగు కులం నుంచి వచ్చిన వ్యక్తి పేరిట అవార్డులు ఇస్తే అగ్రవర్ణ కమ్మ, కాపు కులాలు అంగీకరిస్తాయా..? కమ్మల దాష్టీకానికి వ్యతిరేకంగా.. కారంచేడులో కలదొక పల్లె, ఆ పల్లె పేరురా మాదిగ పల్లె.. దళిత పులులమ్మా.. అని కారంచేడు ఘటనపై తిరుగుబాటు పాటను పాడిన గద్దర్‌ను కమ్మ అధిపత్య ఇండస్ట్రీ ఎలా అంగీకరిస్తుంది..? అందుకే ఇండస్ట్రీకి పెద్దలుగా చెలామణి అవుతోన్న పెద్దలంతా సీఎం రేవంత్ విజ్ఞప్తిపై మౌనంగానే ఉన్నారు తప్పితే.. అసలు ప్రజల కోసమే జీవితం ధారపోసిన గద్దర్, నిత్యచైతన్య స్రవంతిలా వెలిగిపోయిన ఆయనతో పోలిస్తే సినిమాలు ఎక్కడ? సినీ ఇండస్ట్రీ ఆలోచించాలి. గద్దర్ పేరిట అవార్డు వ్యతిరేకత వెనక పెట్టుబడిదారుల కుట్ర కూడా ఉన్నది. ఉలకని పలకని నంది అవార్డు కన్నా, గద్దర్ అవార్డు ఓ ఆలోచనను రేకెత్తించగలదు.

# సిపిఎం ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రోజున వేములవాడ పట్టణ కేంద్రంలో కేరళలో వరద బాధితుల సయార్థం విరాళాలు సేకరించారు. కేరళలోని వైయనడ్ పట్టణము తుఫాన్ వలన కొండ చెరియలు విరిగి పడి సుమారు 300 మంది మరణించడం జరిగిందని ఎంతో మందికి గాయాలు అయ్యాయని తుఫాన్ వలన ఇండ్లకు ఇండ్లు కొట్టుకపోయి ప్రాణ నష్టం ఆస్తి నష్టం విపరీతంగా జరిగిందని అన్నారు. వేములవాడ నుండి వారికి ప్రజల నుండి సేకరించిన విరాళాలను మొత్తం సిపిఎం రాష్ట్ర కమిటీ కేరళ వరద బాధితులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, ముక్తికంతా అశోక్, జవ్వాజి విమల, మల్లారపు ప్రశాంత్, గురిజాల శ్రీధర్, నాయకులు చిలుక బాబు, రామంచ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత విగ్రహాన్ని పరిశీలించిన ప్రభాకర్ యాదవ్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం కురటపల్లి గ్రామంలో బావిలో స్వయంభుగా వెలిసిన నాగదేవత విగ్రహం కోసం భూమి పూజ సందర్భంగా మంగళవారం నిర్మాణ స్థలాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన స్వయంభుగా వెలసిన నాగసర్ప విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని అలాగే విగ్ర ప్రతిష్టకి సంబంధించిన గద్దర్నిర్మానం చేపడుతున్నామని తెలిపారు. విగ్రహ ప్రతిష్ట రోజు మండల ప్రజలు హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్ అందజేత



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** జంగపల్లి గ్రామంలో ఎం జె ఆర్ ఫౌండేషన్ ద్వారా మంగళవారం బిజెపి మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి అధ్వర్యంలో యువతకు క్రీడా స్ఫూర్తి నీ నింపేందుకు క్రికెట్ కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి పరుశురాములు, ఆంజనేయులు, రామచంద్రం, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పట్టణాలలో వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలని పిలుపునిచ్చిన పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి



**ఖమ్మం ఆగస్టు 6:** వైద్య, పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి. వైద్య పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలిగ్రామాలలో పట్టణాలలో దోమలు విరుగుడికి బీచింగ్ పౌడర్ పాకింగ్ చర్యలు చేపట్టాలనిప్రతి ఏటా వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చిందని. సీజనల్ వ్యాధులను అరికట్టాలని పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ అన్నారు మంగళవారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వేర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ వైద్య పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి గ్రామాలలో పట్టణాలలో దోమలు విరుగుడికి బీచింగ్ పౌడర్ పాకింగ్ చర్యలు చేపట్టాలని వీధులన్నిటినీ శుభ్రపరచాలని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆవుల మంగతాయి, ఎన్ వి రాకేష్ జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత నాయకులు ఝాన్సీ శోభ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## దిగువకు నీళ్లిస్తామని చెప్పి

- ఎగువకు ఎందుకు పంపిస్తున్నారు
- బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్

**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం పెద్ద చెరువు, రేపాక, రహీంఖాన్ పేట, సోమారంపేట, తదితర చెరువులతో పాటు బిక్కవాగు ద్వారా ఈ ఖరీఫ్ సీజన్ కి సాగు నీళ్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి నీళ్ళన్ని రగనాయక సాగర్ లోకి ఎత్తిపోయడం ఏంటని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ అన్నారు. మండలంలో మధ్యమానేరు, అన్నపూర్ణ రిజర్వాయర్లు ఉన్నప్పటికీ మండల రైతాంగానికి చుక్క సాగు నీరు అందటం లేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ఇల్లంతకుంట మండలంలోని చెరువుల్లోకి నీళ్లు వదిలేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** ఇటీవల బైక్ పై వెళ్తూ యాక్సిడెంట్ లో గాయపడిన గన్నేరువరం మండల కేంద్రానికి చెందినా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బూర తిరుపతిని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం తిరుపతి ఇంటికి వెళ్లి పరామర్శించారు. యాక్సిడెంట్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చిట్కురి అనంతరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మాతంగి అనిల్, నాయకులు బేతల్లి రాజేందర్ రెడ్డి, దుడ్డు మల్లేశం, బద్దం సంపత్ రెడ్డి, దేశారాజ్ అనిల్, పరిపూర్ణ చారి,మార్గం మల్లేశం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల బదిలీలు - అర్ధరాత్రి వెలువడిన ఉత్తర్వులు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ రాజన్న దేవాలయంలో తొలిసారిగా ఉద్యోగులు మొదలయ్యాయి. రాజన్న ఆలయం నుంచి 28 మంది ఉద్యోగులలో ఇద్దరు AEOలు, ఏడుగురు పర్యవేక్షకులు, 8 మంది సీనియర్ అసిస్టెంట్లు, పదిమంది జూనియర్ అసిస్టెంట్లు,ఒక డిప్యూటి ఈ ఈ తో కలిసి 28 మంది ఆలయ ఉద్యోగులు బదిలీ అవుతున్నారు.గత కొద్ది నెలల నుండి వారిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంతో ఎట్టకేలకు వీరిని అధికారులు బదిలీ చేస్తున్నట్లు సమాచారం.మరి గత కొద్ది రోజుల నుండి బదిలీలను నిలిపివేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును పలుమార్లు కలిసిన సంగతి తెలిసిందే.బదిలీల ఉత్తర్వులు వెలబడడంతో వీరిని యాదగిరిగుట్ట, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం ఆలయాలకు బదిలీ చేస్తున్నట్లు చేశారు.అంతేకాకుండా మూడు రోజుల్లో కేటాయించిన ఆలయాల్లో డ్యూటీలో చేరాలని ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**ఖమ్మం ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎనలేని కృషి చేశారని అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్, ప్రసాద్ రావు అన్నారుతెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు తొలిదశ నుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటస్ఫూర్తిని కొనియాడారుభవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా తన సంకల్పబలంతో నిర్విరామంగా అలుపెరుగని పోరు సాగిస్తూ, స్వరాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచి అందరి హృదయాల్లో చెదరని ముద్ర వేశారని అన్నారుకార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏవో అక్తరూనీసాబేగం, సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం , మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త ప్రాజెక్ట్ ప్రకటించిన విశ్వక్ సేన్




మాస్ కాదాస్ విశ్వక్ సేన్ తన కొత్త సినిమాను ప్రకటించాడు. ప్రస్తుతం రెండు సినిమాలు సెట్స్‌పై ఉండగానే తాజాగా #VS13 ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. 'దసరా'తో భారీ బ్లాక్‌బస్టర్‌ని అందించిన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇదిలా ఉండగా, ఈ మూవీకి నూతన దర్శకుడు శ్రీధర్ గంటా రాసి దర్శకత్వం వహించనుందడగా... 'కాంతారావు' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా, విశ్వక్ పవర్ ఫుల్ ఐపీఎస్ ఆఫీసర్ గా నటిస్తున్న ఈ సినిమా ప్రీ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ఫైర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. భారీ అంచనాలున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తానని.. విశ్వక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో 'మెకానిక్ రాకీ' సినిమాలో నటిస్తున్నాడు విశ్వక్. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల కానుంది. దీంతో పాటు 'లైలా' అనే కొత్త సినిమాను కూడా విశ్వక్ ప్రకటించాడు. రామ్‌నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుందని ఇప్పటికే ప్రకటించారు.

# దేవర్ సాంగ్ పై ట్రోలింగ్





దేవర నుంచి సెకండ్ సింగిల్ 'చుట్టమల్లే' అనే సాంగ్ ను నిన్న విడుదల చేసిన విషయం తెలిసిందే. రొమాంటిక్ గా హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగే ఈ పాటకి ఓ వర్గం ఫ్యాన్స్ నుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. చాలా కాలం తర్వాత ఓ మంచి విరహగీతాన్ని వింటున్నామని మరికొందరు సంగీత ప్రియులు అంటున్నారు. తెలుగులోనే ఇప్పటి వరకు ఈ సాంగ్ ని కోటిమందికి పైగా వీక్షించారు. అయితే ఒక వర్గం దీనిని కాపీ క్యాట్ సాంగ్ అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలెట్టారు. అనిరుద్ కూడా వేరొక సాంగ్ ట్యూన్స్ లేపేస్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు. దేవర పాటకి సంబందించిన ఒరిజినల్ ట్యూన్ శ్రీలంకకి చెందిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ నుంచి కాపీ చేశారని ట్రోల్ చేస్తున్నారు.'మనికే మగే హీతే' అనే ఆ పాటను దేవర పాటకు జత చేసి అచ్చం ఒకే తరహాలో రెండు పాటల ట్యూన్స్ లిరిక్ స్టైల్ ఉన్నాయని అంటున్నారు. అయితే సాంగ్ ఎలా ఉన్న మెలోడియస్ గా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యిందని ఎన్టీఆర్ అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. ఈ ట్రోలింగ్ అనేది ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ రెగ్యులర్ గా ఫేస్ చేసేదే. ప్రతి హీరోకి అలాగే మ్యూజిక్ డైరెక్టర్స్ కి యాంటీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఉంటారు. వీరు పనిగట్టుకొని కేవలం సినిమా ఇమేజ్ ని దెబ్బతీయడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తారనే మాట సోషల్ మీడియాలో మరో వర్గం కౌంటర్ ఇస్తోంది. అయితే, గతంలో ఈ కాపీ ఆరోపణలు మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సాంగ్స్ కి వచ్చాయి. సిమిలారిటీగా ట్యూన్ ఉందంటే దానిని వెంటనే కాపీ సాంగ్ అంటూ ట్రోల్స్ చేసేవారు. రాబోయే రోజుల్లో సంగీత దర్శకులకు ఇదొక పెద్ద చాలెంజ్ అనే చెప్పాలి.





# బోల్డ్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్‌తో అలరిస్తా: కావ్య థాపర్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్- వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్'. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ గ్రాండ్‌గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ సినిమా ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్య థాపర్ మీడియాతో ముచ్చటిస్తూ చెప్పిన విశేషాలు.



**చాలా థ్రిల్ ఇచ్చింది...**

ఇంత అద్భుతమైన కాంబినేషన్ వున్న సినిమాలో వర్క్ చేయడం చాలా లక్కీగా ఫీలవుతున్నాను. రామ్, సంజయ్ దత్ లాంటి బిగ్ స్టార్ కాస్ట్ వున్న సినిమాలో నేనూ పార్ట్ కావడం చాలా హ్యాపీగా వుంది. అలాగే పూరి, మణిశర్మ కాంబో చాలా ఫేమస్. అలాంటి కాంబోలో వర్క్ చేయడం చాలా థ్రిల్ ఇచ్చింది.

**పూరి గ్రేట్ డైరెక్టర్...**

నాకు పూరి జగన్నాథ్ సినిమాలో హీరోయిన్ అవ్వాలని వుండేది. ఇస్మార్ట్ శంకర్ సినిమాకి ఆడిషన్ ఇచ్చాను కానీ కుదరలేదు. ఇప్పుడు డబుల్ ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ వుండే ఈ సినిమాలో అవకాశం రావడం మరింత హ్యాపీగా వుంది. పూరి గ్రేట్ డైరెక్టర్. ఆయన విజన్ చాలా అద్భుతంగా వుంటుంది.

**బోల్డ్ అండ్ స్ట్రాంగ్‌గా...**

ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్‌గా వుంటుంది. ఇందులో నాకు ఫైట్ సీన్స్ కూడా



వున్నాయి. ఒక యాక్టర్‌గా ఎప్పటినుంచో ఇలాంటి క్యారెక్టర్ చేయాలని కోరుకున్నాను. ఈ సినిమాతో అలాంటి క్యారెక్టర్ రావడం ఆనందంగా వుంది. ఈ క్యారెక్టర్ చేస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

**చాలా విషయాలు నేర్చుకున్నా....**

ఈ సినిమాలో రామ్‌తో డ్యాన్స్ చేయడం బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. ఆయన చాలా పాషనేట్ యాక్టర్, చాలా హార్డ్ వర్క్ చేస్తారు. హైలీ ఎనర్జిటిక్‌గా వుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మా కెమిస్ట్రీ ది బెస్ట్ వచ్చింది. సంజయ్ దత్‌తో వర్క్ చేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన లెజండరీ యాక్టర్. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం డ్రీమ్ కమ్ ట్రూలా అనిపించింది.

**లక్కీగా భావిస్తున్నా...**

ఈ సినిమాలో మార్ ముంత ఛోడ్ చింతా, స్టెప్ మార్ నా ఫేవరేట్. అవి నా మైండ్ నుంచి పోవడం లేదు. అలాగే క్యా లఫ్డా సాంగ్‌ను కూడా ఎంజాయ్ చేశాను. -మణిశర్మ లెజండరీ కంపోజర్. ఆయన సాంగ్స్‌కి డ్యాన్స్ చేయడం లక్కీగా భావిస్తున్నాను. ఇక ప్రస్తుతం గోపిచంద్‌తో విశ్వం సినిమా చేస్తున్నాను.